నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

గురువారం | 18 డిసెంబర్ 2025

పేజీలు 8




# కాలేజీ లెక్చరర్‌పై ముగ్గురు వ్యక్తులు దాడి



**నందలూరు, మేజర్ న్యూస్:**

నందలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సీవిక్స్ విభాగం నందు జూనియర్ లెక్చురర్ గా పని చేస్తున్న వసంత రావు(47) అనే వ్యక్తి పై ముగ్గరు వ్యక్తులు దాడి చేశారని పిర్యాదు చేసినట్లు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. బాధితుని వివరాల ప్రకారం తాను రోజు లాగా బుదవారం కడప నుండి వచ్చి కాలేజీకి వెళ్తున్న సమయంలో లో నాగభూషణం అనే వ్యక్తి నన్ను అగురా అంటూ నా వెంట పడ్డారు. నేను ఎవరు మీరు అనగానే నన్ను రాయి తో తలపై బలంగా కొక్కడంతో నేను కింద పడ్డాను. వెంటనే నాగభూషణం భార్య,చంద్రకళ, కొడుకు హర్షవర్ధన్ లు కలసి నన్ను కొట్టారు, నాతో పని చేసే ఉద్యోగి అడ్డుకొనగా అయిన అతనిని కూడా పక్కకు తోశారు. నాకు తలకు గాయాలు తో పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేశారు. దీనిని బట్టి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి అన్నారు.

# సమగ్ర శిశు అభివృద్ధి సేవల్లో ముఖ్యమంత్రి సహకారం



-అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్లు అందించిన విప్

-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్క వరలక్ష్మి

**చిట్వేలి,మేజర్ న్యూస్:**

అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అన్ని విధాల అంగన్వాడి కేంద్రాలపై బాలింతలకు గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక చొరవ చూపడంతో పాటు సమగ్ర శిశు అభివృద్ధి సేవలు మెరుగ్గా ఉండాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వం 5 జి స్మార్ట్ ఫోన్లు అంగన్వాడీ కార్యకర్తలకు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని. ప్రభుత్వవిప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, సతీమణి వరలక్ష్మి, పేర్కొన్నారు. బుధవారం, సమగ్ర శిశు అభివృద్ధి సేవల కార్యాలయంలో 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆ శాఖకు సంబంధించిన సిడిపిఓ నిర్మల జ్యోతి, ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ,ఉప ముఖ్య మంత్రి, ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల మిగతా 2లో







# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

## -తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ లక్ష్యమన్నారు. గురువారం స్థానిక మండల పార్టీ కార్యాలయం నందు ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక నాయకులు,అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని చమర్తి తెలియజేసారు. మిగతా 2లో

# అంగన్వాడీ లకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## -అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్స్ అందజేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెక్నాలజీని సరైన పద్ధతిలో అధికారులు వినియోగించుకునేలా వారికి సౌకర్యాలను కల్పించేలా చర్యలు చేపడుతుందని చమర్తి జగన్ మోహన్‌రాజు తెలియజేశారు. బుధవారం సిద్ధవటం మండలం నందు పర్యటిస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఐ.సి.డి.ఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు చమర్తి మొబైల్ ఫోన్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రభుత్వం ఇచ్చే మిగతా 2లో



సూర్య www.suryaa.com



## భవిష్యత్తులో ప్రతి ఇంట సోలార్ విద్యుత్ వెలుగులు : డిఈ గంగాధరం



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోనీ కోసువారిపల్లె హైస్కూల్లో బుధవారం ఎంఈఓ త్యాగరాజు ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ డిఈ గంగాధరం మాట్లాడుతూ నేటి ఖరీదైన విద్యుత్ లేకుండా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో భవిష్యత్తులో ప్రతి ఇంట సోలార్ విద్యుత్ వెలుగులు నింపడానికి విద్యార్థులు నడుం బిగించాలని నేడు బొగ్గు ధర పెరిగి విద్యుత్తు ఉత్పత్తి కష్టతరంగా ఉండని రాబోయే రోజుల్లో సోలార్ విద్యుత్తుతో నాణ్యమైన విద్యుత్తు తో పాటు అదనపు విద్యుత్తుతో ఆదాయం పొందవచ్చు అన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి ఇంట సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేలా సూచించాలన్నారు. సోలార్ విద్యుత్తు వాడకానికి తమ వంతు సహకారం అందిస్తామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇంధన పొదుపు పాటించి విద్యుత్ వాడకం తగ్గించి సోలార్ విద్యుత్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి భవిష్యత్తు కోసం ఓ ఉద్యమంలా సోలార్ వెలుగులకు ఊతమివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఇ గోవిందరెడ్డి, సురేంద్రనాయక్, ఏ ఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషుబాబు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, హై స్కూల్ హెడ్మాస్టర్, అధ్యాపకులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొన్న లారీ






**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్టలో జడ్.పి.హెచ్.ఎస్ సమీపాన బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీఎస్ ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు ను లారీ ఢీ కొట్టింది. స్థానికుల వివరాల మేరకు.. కడప నుండి రాజంపేట వైపు వెళ్తున్న %ూ%29జెడ్ 2785 నెంబర్ గల బస్సును ఒంటిమిట్ట వద్దకు రాగానే వెనక నుండి మహారాష్ట్ర కు చెందిన లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు వెనకవైపు కొంతమేర దెబ్బతింది. కాసేపు బస్సు డ్రైవర్, కండక్టర్ లు లారీ డ్రైవర్తో వాదనకు దిగారు. కాసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ మధ్యలో దెబ్బతిన్న బస్సులోని ప్రయాణికులు మరో బస్సులో వెళ్ళిపోయారు. కాసేపటికి వారి వాదనలు సద్దుమణిగి ఎవరి ఎవరి మార్గంలో వారు వెళ్లిపోయారు.

## పండ్ల దుకాణం దగ్ధం



**రాజంపేట, మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద గత రాత్రి పండ్ల దుకాణంను గుర్తు తెలియని వ్యక్తి దగ్ధం చేశాడు. గాంధీ బొమ్మ సర్కిల్ లో పండ్ల దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తున్న ఇర్ఫాన్. గుర్తు తెలియని వ్యక్తులు షాప్ పై పెట్రోల్ పోసి నిప్పంటించారని తెలిపిన యజమాని ఇర్ఫాన్. గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి షాపు దగ్ధం చేసినట్లు సి.సి. ఫుటేజ్ రికార్డు అయ్యింది. దుకాణంలోని పండ్ల తో పాటూ దుకాణం బయట పార్క్ చేసి ఉన్న రెండు బైక్ లు కూడా అగ్నికి ఆహుతి అయ్యాయి.



అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఏడు లక్షల మేర నష్టం వాటిల్లినట్లు సమాచారం. రాజంపేట పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్



**(మొదటి పేజీ తరువాయి)**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, కుప్పల వెంకటసుబ్బయ్య,సింగల్ విండో డైరెక్టర్ సాంబశివారెడ్డి, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, మాచుపల్లి సుబ్బారెడ్డి,సామా శ్రీనివాసులు,బోడిచర్ల శ్రీనివాసులు, గంజి సుబ్బరాయుడు, ఓబుల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లకు ప్రభుత్వం అండగా ఉంటుంది



**(మొదటి పేజీ తరువాయి)**సౌకర్యాలను అధికారులు సక్రమంగా వినియోగించుకుని ప్రజలకు సకాలంలో న్యాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వాణిశ్రీ,ఏసిడిపిఓ ఎన్ శోభారాణి,సూపర్వైజర్లు మండల తాసిల్దార్,మండల ఎంపీడీవో,పార్టీ మండల అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిశు అభివృద్ధి సేవల్లో ముఖ్యమంత్రి సహకారం

**(మొదటి పేజీ తరువాయి)**కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు సులభతరంగా ఉండాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం అని తెలియజేశారు. పని ఒత్తిడి తగ్గించాలన్న యాప్ ల ద్వారా నెట్వర్క్ రాక ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకుని ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టెక్నాలజీకి అనువుగా ఉండేలా 5జి స్మార్ట్ ఫోన్లు అందించడం జరిగిందన్నారు. పెనగలూరు, చిట్వేలి, మండలాలకు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు ప్రతి అర్హులైన పిల్లలకు సక్రమంగా వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు తమ రోజువారి పనులు మరింత సులభతరం అవుతాయని అంగన్వాడికార్యకర్తలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నపిల్లలకు పంపిణీ చేసే విషయంలో గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక చొరవ చూపాలని సిడిపిఓ కు సూచించారు. బాలింతలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం అందిస్తున్న విషయంలో కూడా ఎక్కడే కానీ లోపాలు ఉండకూడదని తెలియజేశారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లల అందిస్తున్న ఆహారం పట్ల ప్రత్యేక చొరవ చూపాలని ప్రభుత్వం అందిస్తున్న నాణ్యతతో కూడినటువంటి భోజనాన్ని పిల్లలకి అందించాలని తెలియజేశారు. ప్రధాన కార్యాలయంలో కొన్ని సమస్యలపై అధికారులకు ఎమ్మెల్యే చురకలు పెట్టారు. మరలా ఇలాంటివి ఏవైనా బయటికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజ లు వసుంధరమ్మ, సురేఖ, విజయ, రెండు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు మాదాసు నరసింహ, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, కొని శెట్టి సుబ్బరాయుడు, బొంతల శివ నాగేశ్వరరావు, గొబ్బిళ్ళ చంగల్ రాయుడు, చౌడవరం మురళి రెడ్డి, మద్దూరి మన్మథ, దొండ్ల వాగు మధు, వెంకటరమణ యాదవ్, మాదాసు శివ, పెద్దం గారి సాయి, బొంతల శివ నాగేశ్వరరావు, ఆర్ మోహన్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, యానాది రాజు, గూడూరు నాగరాజు, కరీం, షబ్బీర్, మహంకాళి నాగేంద్ర, కొత్తూరు ఈశ్వరయ్య, బండారు శివమణి, మలిశెట్టి రమేష్, పవన్ రాజు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్గా బుదారపు నరేంద్రనాథ్



**పుల్లంపేట,మేజర్ న్యూస్** రాజంపేట రీజియన్ నుంచి రాష్ట్రోపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు అయిన బుదారపు నరేంద్రనాథ్ ను పుల్లంపేట మండలం నుండి రాష్ట్ర కౌన్సిలర్ గా రాష్ట్ర కమిటీ బుధవారం నియమించింది. బి. నరేంద్రనాథ్ ఎన్నో సంవత్సరాల నుండి ఎస్టీయూలో అనేక పదవుల్లో పనిచేశారు. గతంలో పుల్లంపేట మండలంలో ఎస్టీయూను బలోపేతం చేసేందుకు విశేష కృషి చేశారు.ప్రస్తుతం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఉన్న నరేంద్రనాథ్ ను రాష్ట్ర కౌన్సిలర్ గా ఎన్ని కావడం పట్ల రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, ఆదినారాయణ రెడ్డి, అల్లం అశోక్ కుమార్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి పుల్లంపేట ఎస్టియు మండల అధ్యక్షులు సయ్యద్ సర్దాజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వల్లూరు సిద్దయ్య, గౌరవ అధ్యక్షులు గొబ్బూరు బాల నరసింహులు, ఆర్థిక కార్యదర్శి మలవతు శివరాం ప్రసాద్ జిల్లా కౌన్సిలర్లు దువ్వూరు హరినాథ్, మునగపాటి శ్రీనివాసులు, జిపి హైమావతి, మన్నూరు ప్రసాద్ రెడ్డి, మండల నాయకులు పుత్తూరు అశోక్ కుమార్ , నసీం, శ్రీకాంత్, కృష్ణయ్య, సాధు సుచరిత బుదారపు నరేంద్రనాథ్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు మరియు మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేంద్రనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన రెడ్డి పవన్ రాయల్



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని అన్నమయ్య జిల్లా,మదనపల్లె నియోజక వర్గం, రామాచార్లపల్లెకి చెందిన వైసిపి యువనాయకుడు రెడ్డి పవన్ రాయల్ బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రెడ్డి పవన్ రాయల్ మాట్లాడుతూ వర్ధమాన రాజకీయాల్లో జగన్మోహన్ రెడ్డి సమర్థవంతమైన,శక్తివంతమైన నాయకుడన్నారు.2019 నుండి 2024 వరకు ఏపీలో ప్రజా రంజకమైన పాలన అందించారన్నారు.నవరత్నాలు సంక్షేమ పథకాలతో పేదప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని,వైసిపికి యువతే ప్రధానమని ఆయన తెలిపారన్నారు.ఆయన సూచనలు,సలహాలు తనకెంతో దోహదపడతాయన్నారు.మాజీ ముఖ్యమంత్రి తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని,ఇది ఎన్నటికీ గుర్తుపెట్టుకుంటానన్నారు. వైసి పి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.త్వరలో జరుగబోవు స్థానిక సంస్థలు ఎన్నికలలో గెలుపు,2029లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించిన అధికారులు



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా డీపీఎం వెంకట మోహన్ ఆధ్వర్యంలో రామాపురం మండలం కొండవాండ్లపల్లి గ్రామం రోడ్డుకు సమీపంలో ఏర్పాటు చేసిన పప్పు దినుసుల మోడల్‌ను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు. ఈ మోడల్‌లో శిక్షణ పొందుతున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి వివిధ పంట మోడల్స్‌పై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రబీ డ్రై సోయింగ్‌లో పంటల సుసివేషన్ విధానాలు, వర్షాధార భూముల్లో అమలు చేయవలసిన పంట మోడల్స్, బోర్‌వెల్ సౌకర్యం ఉన్న భూముల్లో అనుసరించదగిన పంటల మోడల్స్ గురించి సవివరంగా వివరించారు. ముఖ్యంగా భూమిని సంవత్సరానికి 365 రోజులు పంటలతో కప్పి ఉంచడం, విభిన్న పంటల సాగుచేయడం, పంట వ్యర్థాలను భూమిలో మల్చింగ్‌గా ఉపయోగించుకోవడం, పశు పోషణను వ్యవసాయంతో అనుసంధానం చేయడం, తక్కువ దుక్కులతో సాగు చేయడం, దేశీ విత్తనాల వినియోగం, జీవ ఉత్ప్రేరకాలు వాడడం, అవసరమైనప్పుడు మాత్రమే కాషాయాల వినియోగం చేయడం పూర్తిగా రసాయనాల వినియోగాన్ని నివారించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఢీలు మధుకర్, వెంకటరమణ, వంశీ, సుధాకర్ రవీంద్ర గౌడ్, ఎఫ్ఎం,టిలు మరియు ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## 21న పోలియో విజయవంతం చేద్దాం-డాక్టర్ ప్రసన్న లక్ష్మి



**కలికిరి మేజర్ న్యూస్:** డిసెంబర్21వ తేదీ ఆదివారం రోజున అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియోచుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేద్దామని మేడికుర్తి ద్వితీయ వైద్యులు డాక్టర్ ప్రసన్న లక్ష్మి మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. ఈరోజు మండల కేంద్రం లోని ఎమ్. పీ.డి.ఓ. కార్యాలయం లో డాక్టర్ ప్రసన్న లక్ష్మి ఆద్వర్యం లో డిసెంబర్ 21 ఆదివారం జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం పై ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్, ఎమ్.ఎల్. హెచ్.పీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పల్స్ పోలియో ఈనెల 21 నుండి 23వ తేది వరకు జరుగుతుందని, మొదటి రోజు ఆదివారం అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సం.లోపు పిల్లలకు పోలీయోచుక్కలు బూత్ యందు వేయబడునని, 22/12/25 మరియు 23 /12/25 తేదీలలో ఆశా, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఆదివారం పోలియో చుక్కలు వేసుకోకుండా తప్పిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని, పోలియో చుక్కలు వేసిన వారి ఇంటి పైన మార్కింగ్ చేస్తారని తెలిపారు. పీ.హెచ్.సి. పరిధిలో 35 బూత్లు, 3 రూట్స్ ఒక మొబైల్ టీమ్‌గా ఏర్పాటుచేయడం జరిగిందని, సమశ్యాత్మక ప్రదేశాలు (అనగా ఇటుక బట్టీలు, సంచార జాతులు, స్లమ్స్, వలసలు) యందు వున్న పిల్లలకు ఆయా రూట్ సూపెర్వైషర్స్ పోలియో చుక్కలు వేస్తారని, మొత్తము పీ.హెచ్.సి. పరిధిలో 6118 మంది ఐదు సం.లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయబడునని ఈ కార్యక్రమానికి తల్లి తండ్రులు, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, స్వచ్ఛంద సేవా సంస్థలు సహకరించి పిల్లలకు తప్పక పోలియో చుక్కలను వేయించి పోలియో వ్యాధి లేని భారత దేశం ఏర్పాటు లో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, సి.హెచ్.ఓ. శాంత కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, గిరిజ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ /ఎమ్.ఎల్.హెచ్.పీలు ఆరోగ్యకార్యకర్తలు,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యువెలరీ షాప్ లో బంగారు చైన్ చోరీ

**రాజంపేట, మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం లోని యూనస్ జ్యువెలరీ షాప్ లో మహిళ చాకచక్యంగా బంగారు చైన్ చోరీ చేసింది. భార్య, భర్త, కుమారుడు మెడలో బంగారు చైను కొనుగోలు కోసం జూలరీ షాప్ కి వచ్చి చైన్లు పరిశీలిస్తూ తులం బరువు ఉన్న చైన్ ను చాకచక్యంగా మహిళ చోరీ చేసింది. వారు వెళ్ళిన తర్వాత సిసి ఫుటేజ్ లో చూసుకొన్న దుకాణ యజమాని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.








## రాజంపేట అభివృద్ధికి మీ అనుభవాలు అవసరం : సబ్ కలెక్టర్ భావన



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట అభివృద్ధిలో పాలు పంచుకోండి. మీ అపారమైన అనుభవంతో సీనియర్ సిటిజన్స్ గా మీరిచ్చే సూచనలు ఎంతో విలువైనవి అని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఐఏఎస్ అన్నారు. రాజంపేట పెన్షనర్స్ అసోసియేషన్ చరిత్రలో మొట్టమొదటిసారిగా డిసెంబర్ 17న పిల్లి పిచ్చయ్య అధ్యక్షతన ఆల్ ఇండియా పెన్షనర్స్ డేను స్థానిక సబ్ కలెక్టర్ సభా భవన్లో నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పెన్షన్ అసోసియేషన్ రాజంపేట తాలూకా యూనిట్ వారు ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే లో సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పెన్షనర్స్ కు ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇస్తాను. మీ సమస్యలు వినడానికి, పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తాను. పెన్షనర్స్ కూడా తమ అనుభవాలను రాజంపేట అభివృద్ధికి వినియోగించాలని కోరారు. 75 సంవత్సరాలు పైబడిన పెన్షనర్స్ అందరిని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గారు శాలువా కప్పి, పూలదండ వేసి, మెమెంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు. పెన్షనర్స్ అడిగిన వెంటనే విచ్చేసిన సబ్ కలెక్టర్ ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రాజంపేట తాలూకా యూనిట్ తరఫున సంఘ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య కోశాధికారి జీవి చలపతి జనరల్ సెక్రెటరీ పి ఎల్లయ్య ముఖ్య సలహాదారు రెవెన్యూ డివిజనల్ అధికారి రిటైర్డ్, యన్ ఈశ్వరయ్య, గౌరవ సలహాదారు ఓ రామచంద్రయ్య, రిటైర్డ్ తాసిల్దార్ తదితరులు ఘనంగా సత్కరించారు. గతంలో స్థానాల్లో పోరాటాలతో పెన్షన్ ప్రభుత్వాల బిక్షగాలు పెన్షన్ ఉద్యోగుల హక్కు అని సంపాదించుకున్న పెన్షన్ను భవిష్యత్తులో నిలబెట్టుకోవడానికి పెన్షనర్లు అందరూ సంఘటితంగా అవసరమైతే పోరాటాలకు కూడా సిద్ధం కావాలని రిటైర్డ్ రెవిన్యూ అధికారి ఎన్ ఈశ్వరయ్య కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సంగీత ఉపాధ్యాయిని దాసరి శ్రీవాణి ప్రార్థన గీతంతో ప్రారంభమైన పెన్షనర్స్ డే పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎల్లయ్య వందన సమర్పణతో విజయవంతంగా ముగిసింది.

## పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి



**గాలివీడు,మేజర్ న్యూస్:** హంద్రీ నీవా, జీఎస్ఎస్ఎస్ ప్రాజెక్టుల ద్వారా వెలిగల్లు జలాశయానికి నీరు అందించే పనులకు తక్షణమే నిధులు కేటాయించాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి. నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం చక్రాయపేట మండలంలోని కాలేటి వాగు, ఎన్‌పీకుంట హంద్రీ%-%నీవా కాలువ, గాలివీడు మండలం వెలిగల్లు జలాశయం%-%శ్రీనివాసపురం ఎత్తిపోతల పథకం కాలువలను వేదిక సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హంద్రీ%-%నీవా ప్రాజెక్ట్ ద్వారా శ్రీశైలం వరద నీటిని రాయలసీమ కరువు ప్రాంతాలకు తరలించి సాగునీరు, తాగునీరు అందించవచ్చన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో వెలిగల్లు సహా అనేక రిజర్వాయర్లు నిండడంతో రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. కేవలం 2 ఎకరాల భూ నష్టపరిహారం అందిస్తే హంద్రీ నీవా నీరు వెలిగల్లుకు చేరుతుందని తెలిపారు. దీంతో రాయచోటి, పీలేరు నియోజకవర్గాల్లోని రిజర్వాయర్లు, చెరువులు, కాలువలు నిండి సాగునీటి సమస్య తీరుతుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యాకే ఇతర ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్యాంప్రసాద్, ఏఐసీసీ సభ్యుడు ఎస్.ఎ. సత్తార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి. శివయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ఎఫ్‌ఎంటీ,ఐసీఆర్‌పీలకు ప్రకృతి వ్యవసాయ శిక్షణ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ న్యాచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంటీ మరియు ఐసీఆర్పీలకు ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతులకు సమర్థ వంతంగా చేరవేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల అమలు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రసాయన రహిత సాగు ద్వారా భూమి సారాన్ని కాపాడటం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం రైతుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా చిన్నమండెం మండలంలోని గ్రామాల్లో ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లా బధా అనే రైతు పొలంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ మోడళ్లను పరిశీలించారు. ఐసీఆర్పీలకు పంటల సాగు సరళి, అంతరపంటల విధానం, మొక్క తర్వాత మొక్క నాటే విధానం ద్వారా పురుగుల నియంత్రణ సాధ్యమవుతుందని ప్రాయోగికంగా వివరించారు. ఈ విధానాల ద్వారా రైతులకు నెలసరి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. పలు పండ్ల పంటలు, బహుళ పంటల సాగు ద్వారా ప్రకృతి వ్యవసాయంలో స్థిరత్వం సాధ్యమవుతుందని, భూసార పరిరక్షణకు ఇది ఎంతో దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ చిరంజీవి, ఎంఎంటీలు భూపాల్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



# ఓబులవారిపల్లెలో రాజంపేట జిల్లా సాధన కోసం విద్యార్థులతో భారీ నిరసన ర్యాలీ

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,ముక్కా సాయి వికాస్ రెడ్డి




**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రాజంపేట జిల్లా కోసం డిమాండ్ విద్యార్థులు ప్రజలు ఓబులువారిపల్లిలో జేఏసీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కా సాయి వికాస్ రెడ్డి నిర్వహించారు. రాజంపేట జిల్లా సాధన కోసం పిల్లలతో కలిసి మానవహారం, ర్యాలీ నిర్వహణతో పాటుగా తహశీల్దార్ కి వినతి పత్రాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కా సాయి వికాస్ రెడ్డి అందించారు.రాజంపేట జిల్లా సాధన కమిటీ మరియు జేఏసీ, ముక్కా హై స్కూల్ పి రాజశేఖర్ , విక్టరీ హైస్కూల్ నరసింహారెడ్డి,శ్రీవాణి హై స్కూల్ సత్యకుమార్ , రిషి హై స్కూల్ యువరాజు శ్రీ వెంకటేశ్వర విద్యా నికేతన్ టీ యువరాజు , వై కోట మహాదేవయ్య ఆధ్వర్యంలో రాజంపేట జిల్లాను ప్రకటించాలనే డిమాండ్‌తో బుధవారం ఓబులవారిపల్లిలో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున స్కూల్ పిల్లలతో కలిసి ర్యాలీ చేపట్టగా, ప్రజల్లో విశేష స్పందన లభించింది.ఈ ర్యాలీలో రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులుఅరవశ్రీధర్ ,టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని ఉద్యమానికి సంఘీభావం



తెలిపారు.నిరసనలో భాగంగా పిల్లలు మానవహారంగా నిలబడి రాజంపేట జిల్లా అవసరాన్ని చాటిచెప్పారు. కొందరు విద్యార్థులు డా బి ఆర్అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, అన్నమాచార్యుల వేషధారణలో పాల్గొని



నిరసనను మరింత ఆకర్షణీ యంగా, వినూత్నంగా ప్రదర్శించారు.ఈ ర్యాలీ తహశీల్దార్ జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయం వరకు కొనసాగించారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా సాయి వికాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర కూటమి నేతలు కలిసి తాసిల్దార్ కి రాజంపేట జిల్లా ప్రకటనపై వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు, జేఏసీ నేతలు, విద్యార్థులు, స్థానిక నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.







# మిట్స్ యూనివర్శిటీలో ఆకట్టుకున్న అల్యూమిని అతిథి ఉపన్యాసం

### – ముఖ్య అతిథిగా హాజరైన పూర్వపు విద్యార్థి ఎల్.భార్గవ్ రెడ్డి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు కృత్రిమ మేధస్సు ఆధారిత మెటామేటీరియల్స్ – ఆధునిక సివిల్ ఇంజనీరింగ్ అనువర్తనాలు అనే అంశంపై బుధవారం అల్యూమిని అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి మరియు ఐ.ఐ.టి,జమ్మూకాశ్మీర్ నందు పీహెచ్.డి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎల్.భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెటామేటిరియల్స్ అనే ఆధునిక ఇంజనీరింగ్ పదార్థాలను భూకంపనిరోధకనిర్మాణాలు,ప్రకంపన నియంత్రణ,శబ్ద నియంత్రణ,ఆధునిక బ్రిడ్జలు,స్మార్ట్ బిల్డింగ్‌ల రూపకల్పనలో వినియోగించవచ్చునని తెలిపారు.సాంప్రదాయ డిజైన్ ప్రక్రియలను కృత్రిమ మేధస్సు సహాయంతో వేగవంతం చేసే మార్గాలను,ముఖ్యంగా ఇన్‌వర్స్ డిజైన్ ద్వారా అవసరమైన లక్షణాలకు అనుగుణంగా మెటామేటిరియల్ నిర్మాణాలను కంప్యూటర్ ఆల్గోరిథంతో స్వయంచాలకంగా రూపొందించే సాంకేతికతలను ఉదాహరణలతో వివరించారు.సంప్రదాయ నిర్మాణ పదార్థాలతో సాధ్యం కాని ప్రత్యేక భౌతిక లక్షణాలను ఈ మెటామేటీరియల్స్ కలిగి ఉండటంతో నిర్మాణాల భద్రత,స్థిరత్వం పనితీరు గణనీయంగా మెరుగుపడుతుందని తెలిపారు. కృత్రిమ మేధస్సు సహాయంతో ఈ పదార్థాల డిజైన్,విశ్లేషణ, ఆప్టిమైజేషన్ ప్రక్రియలు వేగవం తమై,ఖచ్చితమైన ఫలితాలు లభిస్తున్నాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య వంతమైన ఇంజనీర్లను తయారు చేయడంలో కూడా ఈ సాంకేతికత కీలకంగా నిలుస్తుందని అన్నారు.విద్యార్థులు మెటామేటిరి యల్స్, స్మార్ట్ స్ట్రక్చర్స్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఏ.ఐ కలయికతోభవిష్యత్తు నిర్మాణ రం గంలో ఏర్పడుతున్న కొత్తఅవకాశాలపై అవగాహన పెం చుకోవడం ద్వారాపరిశోధన, ఉన్నత విద్య, స్టార్టప్‌లు పరిశ్రమ సహకారాల వైపు దృష్టి సారించేందుకు వీలు కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎన్.విజయ కుమార్,డాక్టర్ సుధీర్ కుమార్ కోఆర్డినేటర్స్ కె.అనిత,డాక్టర్ ప్రియంనాథ్ భౌమిక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అధ్యక్ష పదవికి సహకరించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు

### టీడీపీ రాజంపేట పార్లమెంటు నూతన అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



**కలికిరి మేజర్‌న్యూస్:** టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సుగవాసి ప్రసాద్ బాబు బుధవారం పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ 47 సంవత్సరాల తమ కుటుంబ సుధీరె కృషికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. సీనియర్లతో కలిసి తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. టీడీపీరాజంపేట పార్లమెంటు అధ్యక్షులుగా తన పేరును సూచించిన ఎమ్మెల్యే నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆయనసూచనలతోరాజంపేటపార్లమెంట్‌నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం అభివృద్ధికి నాయకులుకార్యకర్తలతోకలిసి కృషిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన రాయచోటి నుంచి 100 మంది నాయకులు, కార్యకర్తల తో నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిఇంటికిచేరుకునిఆయనకుకృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలోప్రధానకార్యదర్శిఖాన్,టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# భద్రత మనందరి బాధ్యత

### దుకాణదారులు సీసీ కెమెరాలు అమర్చాలి – చిట్వేలి ఎస్ ఐ వినోద్ కుమార్

**చిట్వేలి ,మేజర్‌న్యూస్ :** ప్రతి దుకాణదారుడు భద్రతపట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని భద్రత మనందరి బాధ్యతగా తీసుకోవాలని చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. బుధవారం, చిట్వేలి పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలలోని దుకాణదారులతో పోలీస్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భద్రతా పట్ల వైయస్సార్ సర్కిల్ ,నుండి స్టేట్ బ్యాంక్, వరకు ప్రతి దుకాణదారుడు సీసీ కెమెరాలు అమర్చాలని దుకాణదారులకు సూచించారు. ఇటు మధ్య జరుగుతున్న కార్యకలాపాల పట్ల భద్రత లోపించడం వలన వచ్చే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ప్రధాన దుకాణదారు. కాక ప్రతి దుకాణదారుడు సీసీ కెమెరాలు రోడ్డుకు చూసేలా అమర్చుకుంటే ప్రమాదాలను అరికట్టే విషయంలో బాగుంటుందన్నారు. అదేవిధంగా దుకాణాలు రోడ్డుపై కి రావడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని అందరూ సహకరించాలని రోడ్డు ఇరు వైపులా ఉన్న లైన్ లోపల వాహనాలు ఉంచుకొని దుకాణాల దగ్గరకు వచ్చేవారు ఇష్టానుసారంగా రోడ్డుకు అడ్డంగా పెడుతున్నారని. నిబంధనల ప్రకారం నడుచుకోకపోతే ప్రతి ఒక్క దుకాణదారుడుతో పాటు వాహనాలు పెట్టిన వారు కూడా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉన్న కాస్త ప్రధాన రహదారి రద్దీగా మారడం ద్వారా వచ్చే పోయే వాహనాలకు బస్సులకు ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్న విషయాన్ని దుకాణదారులకు తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన అవసరమని సమా



వేశంలోవెల్లడించారు.ఉన్న కాస్త రోడ్డు ఇరువైపులా రేకులు రోడ్డుపైకి రానిచ్చి వాహ నాలకు అడ్డంగా దుకాణం ముందర టేబుల్ అమర్చి ఇలాంటి పనులు చేసే ప్రతి దుకాణ దారుడు ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన వారు అవుతారని గుర్తు చేశారు. ప్రతి దుకాణదారులు సూచించిన మేరకు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి బస్టాండ్ దుకాణదారులుస్థానికపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం – లబ్ధిదారులకు ఉచిత సహాయ జీవన పరికరాల పంపిణీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వెలుగు సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు ఉచిత సహాయ జీవన పరికరాల పంపిణీ కార్యక్రమం విజయవంతమైంది. అన్నమ య్య జిలాలోని మదనపల్లె నియోజకవర్గంలో దివ్యాంగులు మరియు వృద్ధుల జీవన ప్రమాణాలు మెరుగుపరచే దిశగా కీలక కార్యక్రమం నిర్వహించబడింది. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అలింకో (ఆర్టిఫిషియల్‌లింబ్స్‌మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా),జిల్లా పరిపాలన ,ఎం.ఎస్.జె.ఈ సంయుక్తంగా ఈ సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వికలాంగులు మరియు వృద్ధులకు అవసరమైన సహాయక పరికరాల కొరతను తీర్చడం ద్వారా వారి స్వావలంబనను పెంచడమని వికలాంగులు మరియు వయోవృద్ధుల,ట్రాన్సజెండర్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి,మదనపల్లె, తంబళ్లపల్లె,పీలేరు నియోజకవర్గాలలో ఆగష్ట్ 6 నుండి 8వ తేదీ వరకు ఏడిఐపి అండ్ ఆర్.వి.వై పథకాల కింద అంచనా శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో మొత్తం 832 మంది లబ్ధిదారులను గుర్తించి,రూ.1,21,05,454 విలువైన 2,292 సహాయక పరికరాలను మంజూరు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా పంపిణీకార్యక్రమాన్ని మూడు దశలుగా చేపట్టారు. అందులో భాగంగా ఈ నెల అనగా డిసెంబర్ 17న మదనపల్లె నియోజకవర్గంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. ఈ కార్యక్రమంలోసుమారు 442 మంది వికలాంగులు మరియు వృద్ధులకు రూ.60,41,384 విలువైన 931 రకాల సహాయక పరికరాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె శాసనసభ్యుల మహమ్మద్ షాజహాన్ బాషా,జిల్లా సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ముఖ్య అతిథులు హాజరయ్యారు. ముందుగా సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సమానత్వం,సమావేశత పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. అలింకో, ఎం.ఎస్.జె.ఈ జిల్లా పరిపాలన సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగులు మరియు వృద్ధులకు నిరంతర సేవలందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈకార్యక్రమం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం



చేశారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. సహాయక పరికరాలు లబ్ధిదారుల జీవితాల్లో స్వతంత్రతను తీసుకువస్తాయని ఆయన పేర్కొన్నారు. చివరగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వెలుగు సంస్థ గత 28 సంవత్సరాలుగా వికలాంగులకు మరియు వృద్ధులకు నిరంతర సేవలను అందిస్తూ ఎన్నో సహాయక పరికరాలను అవసరమైన వారికీ అందజేస్తుందని తెలిపారు. ఈ మహోన్నతమైన కార్యక్రంలో భాగమైనందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ నవీన్ చౌదరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,వికలాంగుల సంఘం నాయకులు మౌలాలి,వికలాంగులు,వృద్ధులు మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపు వారోత్సవం



**రాజంపేట మేజర్‌న్యూస్ :** 14వ నుండి 20వ తేదీ వరకు పొదుపు వారోత్సవంలో భాగంగా ఈ బుధవారం రాజంపేట డివిజన్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ మార్కెట్ మీదుగా ఆర్‌టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డివిజన్ ఈఈయన్ రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ను ఎలా పొదుపు చేయాలి మనం పొదుపు చేయు విద్యుత్ ను భావితరాలకు ఎలా ఇవ్వచ్చు మరియు సోలార్ వాడడం వల్ల విద్యుత్ బిల్లు ఎలా తగ్గించుకోవచ్చు మొదలగు విషయాలను ప్రజలకు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిఈఈలు యం సురేంద్రనాథ్ , బి మురళీధర్‌రెడ్డి ,ఏఏఓయస్‌శిరీషా , ఏఈలు చంద్రశేఖర్, కుమార్ నాయుడు, ఈశ్వర్ రాజు, శ్రీనివాసులు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై శిక్షణ తరగతులు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయం సభా భవనం నందు ఉదయం 11 గంటలకు అందరూ సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ ఆదేశానుసారం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేయు విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ తరగతులకు మండలం నందలిఅందరూసచివాలయసిబ్బంది హాజరు కావడం జరిగినది. రేపటినుండి ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో సచివాలయ సిబ్బందిచే సర్వే నిర్వహించడం జరుగుతుంది. ఈ సర్వేకి అందరూ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు సహకరించాలని కార్యాలయ పరిపాలన అధికారి శ్రీ వై శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. టిఓటిలు, బ్రహ్మయ్య మరియు ముత్తయ్య సర్వే చేయు విధానం గురించివివరించడం జరిగినది. డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల జీఎస్డబ్ల్యూఎస్ అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో డిజైన్ థింకింగ్ పై వర్క్‌షాప్

– ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోనిఆదిత్యకాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సీఎస్ఈ విభాగం మరియు ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సహకారంతో డిజైన్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్ మరియు ఇన్నోవేషన్ డిజైన్ అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను విజ యవంతంగా నిర్వహించింది. సమకాలీన పరిశ్రమ సామాజిక అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యార్థులలో వినూత్న మనస్తత్వం, విశ్లేషణాత్మక సామర్థ్యాలు మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ వర్క్‌షాప్‌లో కళాశాల యాజమాన్యం ఆర్.రామ మోహన్ రెడ్డి, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ,ఎం.నాగమల్లా రెడ్డి,అధ్యక్షుడు మరియు డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి డైరెక్టర్ పాల్గొన్నారు. ఇందులో సీఎస్ఈ, సీఎస్ఈ (ఎఐ),ఎఐ అండ్ డీఎస్ మరియు ఈసీఈ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది బలమైన ఇంటర్ డిసిప్లినరీ ఉత్సాహం మరియు ఆసక్తిని ప్రతిబింబిస్తుంది. ప్రారంభ సెషన్ అధికారిక స్వాగతంతో ప్రారంభమైంది. తరువాత ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యల మరియు సీఎస్ఈ డాక్టర్ కె.లక్ష్మయ్య ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరిం చడంలో, ఆవిష్కరణలను పెంపొందించడంలో మరియు ఉపాధిని పెంచడంలో డిజైన్ ఆలోచన మరియు విమర్శనాత్మకఆలోచనయొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. సృజనాత్మక విశ్వాసాన్ని పెంపొందించుకోవాలనిసమస్యపరిష్కారంలో వినియోగదారు – కేంద్రీకృత విధా నాన్ని అవలంబించాలనివారువిద్యార్థులను ప్రోత్స హి ంచారు. అపోలో విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ చెందిన డాక్టర్ కె.సుధీర్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. డిజైన్ ఆలోచన యొక్క సూత్రాలు దశలు, విమర్శనాత్మక విశ్లేషణకు పద్ధతులు మరియు ఆలోచనలను వినూత్న పరిష్కారాలుగా మార్చే వ్యూహాలపై ఆయన ఇంటరాక్టివ్ సెషన్‌ను అందించారు. నిజ జీవిత కేస్ స్టడీస్ మరియు ఆచరణాత్మక ఉదాహరణలు సెషన్‌ను సుసంపన్నం



చేశాయి మరియు పాల్గొనే వారిని నిమగ్నం చేశాయి. వర్క్‌షాప్ ఇంటరాక్టివ్ చర్చ ఫీడ్‌బ్యాక్ సెషన్‌తోముగిసింది. ఇక్కడ విద్యార్థులు కార్యక్రమం యొక్క ఆచరణాత్మక ధోరణి మరియు ఔచిత్యం పట్ల తమ ప్రశంసలను వ్యక్తం చేశారు. మొత్తంమీద ఈ కార్యక్రమం అత్యంత సమాచారం మరియు స్ఫూర్తిదాయకంగా ఉంది. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులలో ఆవిష్కరణ, సృజనాత్మకతవ్యవస్థాపక ఆలోచనను ప్రోత్సహించడంలో నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

# పార్లమెంటు అధ్యక్షుని కలిసిన జనసైనికులు

**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి దివంగత నేత సుగవాసి పాల కొండ్రాయుడు కుమారుడు సుగవాసి ప్రసాద్ బాబు ను తెలుగుదేశం రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్‌గా నియమితులైన సందర్భంగా ఎన్‌డిఎ నాయకులు కొట్టే శ్రీహరి, ఉప్పుశెట్టి రెడ్డేయ్య సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడంజరిగింది. కార్యక్రమంలోకూటమి నాయకులు గుగ్గిళ్ళ వెంకటేశ్,పగడాల శివ,కొట్టే రాఘువ,నేతి వెంకటేశ్,కొట్టే హరి,మదన్ పాల్గొన్నారు.



ప్రసాద్ బాబును సన్మానిస్తున్న కొట్టే శ్రీహరి

# రోడ్డు మీద బైఠాయించి నిరసనలు తెలిపిన ఎమ్మెల్యే,కూటమి నాయకులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో రాజంపేట జిల్లా సాధన కోసం హెూదాను పక్కన పెట్టి కింద బైఠాయించి నిరసనకారులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మద్దతు తెలిపారు. రాజంపేట సాధన కోసం రోడ్డు మీద జేఏసీ నేతలతో కలిసి కింద బైఠాయించి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొని నిరసన తెలిపారు. స్థానిక పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో బుధవారం మాదిగ అబ్యోదయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ నిరాహార దీక్షకు సంఘీభావంగా ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ర్యాలీలో పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన హెూదాను సైతం పక్కనపెట్టి నిరసనకారులతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాయచోటి వద్దు, రాజంపేట ముద్దు అంటూ నినాదాలు చేశారు. కోడూరు టోల్‌గేట్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ స్వయంగా హాజరై సంఘీభావం తెలపడం తమకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని జేఏసీ నాయకులు పేర్కొ న్నారు. ప్రజల సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పం దించడం తమ ఉద్యమానికి బలాన్నిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలోజేఏసీ నాయ కులు, మాదిగఅబ్యోదయసంక్షేమసంఘం ప్రతిని ధులు, కార్యకర్తలుపెద్దసంఖ్యలోప్రజలు పాల్గొన్నారు.



# అనాధలకు దుప్పట్లు పంపిణీ

మానవత్వం చాటుకున్న పండ్ల వ్యాపారి చంద్ర..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలోనీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లోని ఫుట్ ఫాత్ పైన ఉంటున్న అనాధలు,వృద్ధులు చలికి పడుతున్న అవస్థలను గమనించిన వేపూరికోట పంచాయితీ ఆర్ఎస్ కొత్తపల్లికి చెందిన పండ్ల వ్యాపారి జల్లా చంద్ర బుధవారం వారికి దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నాడు.జల్లా చంద్ర ఆహ్వానం మేరకు స్థానిక సీఐ వెంకటేష్, ఎస్ ఐ నరసింహుడు, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా, ఏపీ తెలంగాణ విజిలెన్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి, సోంపల్లి సింగల్ విండో మాజీ చైర్మన్ ఎం సదాశివప్ప, జర్నలిస్ట్ సుబ్రహ్మణ్యం, జల్లా కుటుంబ సభ్యులు వెంకటేష్, నవీన్, మంజుల, ఆదిమూర్తి, లక్ష్మీనరసమ్మ, మోహన, మురళి,సుస్మిత,మరియు షేక్షావల్లి,బి సురేష్ నాయుడు, బత్తిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిపాటి ఓబుల్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు మండలం ఉర్ల గడ్డ పోడు కాపపల్లి గ్రామనివాసి పొట్టిపాటి ఓబుల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు బాసటగా నిలుస్తున్న యంగ్ ఇండియా పౌండేషన్

– వ్యక్తి గుండె శస్త్రచికిత్సకు సహకారం

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పేద ప్రజలకు బాసటగా నిలుస్తోంది యంగ్ ఇండియా సేవా పౌండేషన్.సిద్దయ్య (56) గుండె సమస్యతో బాధపడుతూ అనంతపురం జిల్లాలోని ఒక ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.అక్కడ నయం కాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది హైదరాబాద్ లేదా తిరుపతిలోని ఆసుపత్రికి సిద్ధయ్యని తీసుకెళ్లాలని సూచించారు.దీనిపై సిద్దయ్య కుమారుడి మిత్రుడు మహబూబ్ యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ రాజశేఖర్ ని సంప్రదించారు.ఎన్టీఆర్ వైద్య సేవా ద్వారా బెంగళూరులోని వైదేహి హాస్పిటల్ నందు ఉచితంగా చికిత్స అందించారు.అదేవిధంగా లోకేష్ భరణి సహకారంతో రామయ్యకు బైపాస్ సర్జరీ చేయించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సకు రూ.2 లక్షలు అవసరమవుతాయనితెలిపారన్నారు.అయినా గ్యారెంటీ చెప్పలేదన్నారు.దీంతో వైదేహి ఆసుపత్రిలోఉచితంగాఆపరేషన్‌చేయించడంజరిగిందన్నారు. వైదేహి ఆసుపత్రివైద్యులకుఆయన కృతజ్ఞతలు తెలిపారు.సమాజ శ్రేయస్సు కోసం యంగ్ ఇండియా ఫౌండేషన్ అవిరాళ కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.





# పెన్షనర్ల సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ
- మదనపల్లెలో ఘనంగా ఆల్ ఇండియా పెన్షనర్స్ డే వేడుకలు
- హాజరైన అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,ట్రెజరర్ తిమ్మయ్య




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ ఆధ్వర్యంలో ఆలిండియా పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని మదనపల్లె జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,మదనపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,ట్రెజరర్ తిమ్మయ్యల సంయుక్త ఆధ్వర్యంలో జరుపుకున్నారు.బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ నకారా సుప్రీం కోర్టులో కేసు వేసిన కేసుపై అత్యున్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పునిచ్చిందని గుర్తు చేశారు.దీంతో పెన్షన్ అనేది ఒక హక్కు అని తీర్పు రావడంతో డిసెంబర్ 17 భారతదేశంలో పెన్షనర్స్ పితామహుడు నకారా స్మరించుకుంటూ ఆల్ ఇండియా పెన్షన్ డేను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.శ్రీనివాసులు మాట్లాడుతూ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెన్షనర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.తిమ్మయ్య మాట్లాడుతూ పెన్షనర్లకు రావాల్సిన అరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.మహిళా ప్రతినిధి శకుంతలమ్మమాట్లాడుతూపెన్షనర్లుసమస్యలను కూటమి ప్రభుత్వము సహృదయంతో పరిష్కరించాలని కోరారు.ఇందులో పెన్షనర్లకు రివైజ్డ్ పే స్కేల్స్ వెంటనే అమలు పరచాలని,ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని, పెన్షనర్లకు బకాయిలు వెంటనే చెల్లించాలని,ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్ పరిమితిని పెంచాలని,క్యాష్ ఫ్రీ ట్రీట్మెంట్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.పెండింగులో ఉన్న డిఎన్ఎస్ రిలీఫ్ వెంటనే ప్రకటించాలని,కమ్యూటేషన్ విషయంలో ప్రభుత్వంఉదారంగా 15 సంవత్సరాల పరిమితిని 12 ఏళ్లకు తగ్గించాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను పునః పరిశీలించవలసిందిగా కోరారు.క్వాంటం ఆఫ్‌పెన్షన్ ను పునఃపరిశీలించాలని కోరారు.వందేమాతరం మరియు జాతీయ గీతంతోఆలిండియాఫ్యాన్స్‌డేకార్యక్రమంముగిసింది. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీజగన్మోహన్,అడహాక్‌కమిటీమెంబర్ శివప్రసాద్,పెన్షనర్లు పాల్గొన్నారు.

# కడప-రాయచోటి సొరంగ నిర్మాణాన్ని వేగవంతం చేయండి

వైసీపీ రాజ్యసభ సభ్యులు ఎంపి మేడా రఘునాథ రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లోని కడప–రాయచోటి హైవేలో ప్రస్తుతం ఉన్న ఘాట్ రోడ్డు నందు ఎక్కువ మలుపులు మరియు చాలా పొడవైన రోడ్డు ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి అని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో చాలా ప్రమాదాలు జరిగి ఏటా అధికంగా ప్రాణ నష్టానికి కారణమవుతుంది.ఈ ప్రమాదకరమైన ఘాట్ రోడ్డు ప్రయాణానికి ఎక్కువ సమయంఇబ్బందులతో కూడిన ప్రయాణం ప్రజలకు భారం కాకుండా స్వరంగా మార్గం అన్ని విధాలుగాముఖ్యమైనదనిఅన్నారు. ఈ ప్రమాదకరమైన ఘాట్ రోడ్డును దాట వేయడానికి ఒక సొరంగం నిర్మించాలనే డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. ఒక సొరంగ ప్రయాణ దూరం సమయాన్ని గణనీ యంగా తగ్గిస్తుంది, రహదారి భద్రతను మెరుగు పరుస్తుంది, రవాణా ,అత్యవసర వాహనాలు సహా వేలాది మంది రోజువారీ ప్రయాణికులకు కడప మరియు రాయచోటి ప్రజలకు మాత్రమే కాకుండా, రాయలసీమ ప్రాంతంకర్ణాటకతమిళనాడు చుట్టుపక్కల సరిహద్దు ప్రాంతాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతిపాదిత సొరంగం కోసం వివరణాత్మక సర్వేను వెంటనే చేపట్టండిఅనినేడుపార్లమెంట్లో కోరారు. అనంతరం ఎంపి మేడా రఘునాథ రెడ్డి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని స్వయంగా కలిసి ఈ విషయమై చర్చించడం, వారు వెనువెంటనే సంబధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి నందుకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ పెన్షనర్‌లకు 8వ వేతన సంఘం సిఫారసు వర్తింప జేయాలి




**నందలూరు మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వంలో పని చేసి రిటైర్డు అయిన ఉద్యోగులకు 8వ వేతన సంఘం సిఫారసు పెన్షన్ ను అమలు చేయాలని నందలూరు పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు బుదవారం డిమాండ్ చేశారు. ఉద్యోగులకు మాత్రమే 8వ సంఘం సిఫారసు అమలు చేయడం ,రిటైర్డు అయిన వారికి ఇవ్వకపోవడం అన్యాయమని వారు అన్నారు. ఈ విషయంపై డివిజన్, జోనల్ స్థాయిలో నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు బుదవారం ధర్నా చేపట్టారు. 2004లో ఉద్యోగంలో చేరిన వారికి పూర్తిగా పెన్షన్ విధానం రద్దుచేసి, వారికి కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఇస్తామని, ఉద్యోగుల పి. ఎఫ్. నుండి కొంత సొమ్ము ప్రభుత్వ రంగ సంస్థ ల్లో పెట్టుబడులు పెట్టి ఆ వచ్చిన వడ్డీనుఫెన్షన్ రూపంలో రిటైర్డు తర్వాత ఇస్తామన్నారు. అలాగే పర్మినెంట్ పెన్షన్ వారికి ఇప్పుడు ఇచ్చే పెన్షన్ ఎక్కువ అని వారికి 8 వ వేతన సంఘం సిఫారసు వర్తించదు అనడం , కేంద్ర ప్రభుత్వం నిరంకుశ దొరని అబ్లాంబిస్తుంది అని విమర్శించారు. ప్రతి వేతన సంఘం 10 సంవత్సరాలకు ఒక సారి అమలు చేస్తారు అని, ఆర్థిక సంస్కరణల దృష్టిలో ఉంచుకొని 8వ వేతన సంఘం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వయోభారం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలు దృష్టిలో ఉంచుకొని వేతన సంఘం అమలు చేయాలని ఈ ధర్నా ద్వారా కేంద్ర ప్రభుత్వం నకు తెలియ జేస్తామని ఈ సందర్భంగా అన్నారు. 8 వ వేతన సంఘం చైర్మన్ మరియు సభ్యులు 18 నెలల కాలపరిమితి తీసుకుని సిఫారసు చేస్తారు.ఈ మధ్య కాలానికి ఉద్యోగులకు, ఫెన్షనర్ లకు 1.98 ( ఇంటోరియం రిలీఫ్) సొమ్ము చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందలూరు పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమి రెడ్డి మురళి , కార్యదర్శి పులి నారాయణ, కోశాధికారి మడపూరి అది నారాయణ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల హక్కుల సాధనకై ఎంతటి పోరాటాలకైనా సిద్ధం

**- ప్రభుత్వం పెన్షనర్లకు బకాయిలను విడుదల చేయాలి - పెన్షనర్స్ అసోసియేట్ అధ్యక్షులు సుకుమార్ బాబు వెల్లడి- మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : పెన్షనర్ల హక్కులను సాధించుకోవటానికి,బకాయిలను రాబట్టుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని విశ్రాంత విజిలెన్స్ డిఎస్పి,పెన్షనర్స్ అసోసియేట్ అధ్యక్షులు సుకుమార్ బాబు పేర్కొన్నారు. బుధవారం పుంగనూరు పట్టణంలో పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్లు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అధ్యక్షులు సుకుమార్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 70 సంవత్సరాలు నిండిన పెన్షనర్లను శాలువా, పూలమాలలతోఘనంగాసన్మానించారు.ఈ జాతీయ పెన్షనర్లదినోత్సవానికిఅధ్యక్షులు చెం గారెడ్డి, జిల్లా అధ్యక్షులు బాబు భరత్ భూషణ్, మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డిలు హాజర య్యారు. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడు తూ జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పుర స్కరించుకొని పెన్షనర్లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు చెల్లిం చాల్సిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. పెద్దల సూచనల మేరకు పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తాను ఎప్పుడు ముందుంటానని స్పష్టం చేశారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ అనేది బిక్ష కాదుహక్కుఅని సుప్రీంకోర్టు తీర్పుతో స్పష్టమైందని గుర్తుచేశారు.విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలని సుప్రీంకోర్టులో కేసు వేసి పోరాడి విజయం సాధించిన పెన్షనర్ల పితామహుడు నకారా స్ఫూర్తితో తాను కూడా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికితనవంతు పాత్రను పోషిస్తామన్నారు.

# మొరాలలో మైన్స్‌ను ఏర్పాటు చేయొద్దండి



- మైన్స్ వల్ల మా గ్రామం పూర్తిగా దెబ్బతింటుంది
- మైన్స్ ఏర్పాటు చేస్తే పశువుల మేపుకోవడానికి కూడా స్థలాలు లేవు
- పొల్యూషన్ బోర్డ్ ఎదుట ఏకగ్రీవంగా మైన్ ఏర్పాటును వ్యతిరేకించిన గ్రామస్తులు

**గాలివీడు,మేజర్ న్యూస్** : మండలంలోని నూలివీడు పంచాయతీ పరిధిలో మోరాళ్లగుట్టలో ఏర్పాటు చేయనున్న మైనింగ్ ఏర్పాటు చేయవద్దని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. మోరాళ్ల గుట్టలో మైనింగ్ ఏర్పాటు చేయడానికి తగిన ప్రతిపాదనలు వచ్చాయని వీటిపైన బుధవారం ఆర్డిఓ పొల్యూషన్ బోర్డ్ అధికారులు గ్రామపంచాయతీలు ప్రజాప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మొదట ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ నూడువీడు పంచాయతీ మొరాల గుట్టలో 23 ఎకరాలు మైనింగ్ కోసం మెసేజ్ గ్లోబల్ మెన్స్ అండ్ మినరల్స్ వారు దరఖాస్తు చేసుకున్నారని వాటిని ఇప్పటికే పరిశీలించామని అక్కడ మైన్స్ ను ఏర్పాటు చేయడం వల్ల మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ప్రజల ను అడిగారు. అనంతరం గ్రామ ప్రజలు ఆర్డీవోతో మాట్లాడుతూ తమ గ్రామంలో దాదాపుగా 500 వరకు ఆవులు గేదలు గొర్రెలు ఉన్నాయని ఈ మూగజీవాలను మేపుకోవడానికి మొరాల గుట్ట ఒకటి మాత్రమే ఉన్నదని మాకు ఇంకెక్కడ వేరే ఖాళీ ప్రభుత్వ స్థలాలు లేవని పేర్కొన్నారు. ఉన్న వరాల గుట్ట కూడా మైన్స్ కు కేటాయించి%ప్తవ% మేము మూగజీవాలను ఇంకా ఎక్కడ మేపుకోవాలని రెవిన్యూఅధికారులను ప్రశ్నించారు. అంతేకాకుండా అక్కడ మైన్స్ ను ఏర్పాటు చేయడం వల్ల బ్లాస్టింగ్ను చేస్తారని దానివల్ల సమీపంలోని మా పల్లెలన్నీ శబ్ద కాలుష్యంతో గృహాలు దెబ్బ తింటాయని మరి కొంతమంది గ్రామస్తులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. మొరాళ్ళ గుట్టకు సమీపంలో మామిడి తోటలు వివిధ రకాల పంటలు పండించి భూములు కలవని మైనింగ్ ఏర్పాటు చేయడం వల్ల అక్కడి నుంచి వెలువడే వ్యర్థ పదార్థాలు మరియు దుమ్ము దూళి కాలుష్యం వల్ల అక్కడ భూములు పంటలు పండే పరిస్థితులు ఉండవని మరి కొంతమంది పేర్కొన్నారు. గ్రామస్తులందరూ మైన్స్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ తమ అభిప్రాయాన్ని అధికారులకు తెలియజేశారు. అయితే బయట నుంచి వచ్చిన కొంతమంది ఎన్జీవోలు లైన్స్ ఈ గ్రామంలోని ఏర్పాటు చేయాలంటూ వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ మొత్తం ప్రజాభిప్రాయాన్ని బాధితుల అభిప్రాయాలను వీడియో ద్వారా రికార్డ్ చేశామని మీ అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ ప్రజాప్యాయ సేకరణకు స్థానిక ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పటిష్టబందోబస్తునుఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జిల్లా పొల్యూషన్ అధికారి సుధా స్థానిక తహసిల్దార్భాగ్యలతరెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కోసువారిపల్లి,కలిచెర్లలో సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,కోసువారిపల్లె జడ్పి హైస్కూల్ మరియు కలిచెర్ల జడ్పి హైస్కూల్ నందు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రముఖ నిపుణులు రత్నశేఖర్ విద్యార్థులకు సిపిఆర్ పై ప్రథమ చికిత్స వంటి విషయాలపై క్లుప్తంగా వివరించారు.గుండె ఆగిన సమయంలో సిపిఆర్ చేయడం వలన ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ మాట్లాడుతూ ఎంతోమంది సిపిఆర్ పై అవగాహన లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హేడ్మాస్టర్ నంద కుమార్,ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి,జి.మాధవ రెడ్డి,రవి హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అమర,సుకుమార్,గౌస్,సయ్యద్ బాషా,శాంత రాజు,నవీన్,వాహిద్ పవన్,గని, అబ్దుల్లా,నవీన్,చరణ్,జడ్పి హైస్కూల్ హెచ్.ఎం సి.మీనా నాగలక్ష్మీ,బి.హేమంత్ కుమార్,డి.రెడ్డి శేఖర్ రెడ్డి, ఎస్.రామకృష్ణ ,ఎన్. సుబ్రహ్మణ్యం, బి.రజనీకాంత్,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అబ్దుల్లా,నవీన్,చరణ్,అర్షియా పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన



- ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు మానుకోవాలి
- అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ డిమాండ్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడానికి చర్యలు చేపట్టడం ద్వారామహాత్ముని ఆశయాలను విలువలను కార్మిక హక్కులను దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ అన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నేతాజీ సర్కిల్ బస్టాండ్ రోడ్డు డివైడర్‌పై ఉన్న గాంధీ విగ్రహం వద్ద గాజుల భాస్కర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిసిసి అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్, ఉపాధ్యక్షుడు ఆర్ చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, జిల్లా జనరల్ సెక్రెటరీ అమీర్ మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించు కోవాలనుకోవడం కొత్త జిల్లాల ద్వారా పని హక్కును పూర్తిగా రద్దు చేసేందుకు ప్రయత్నించడం కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఆయనడిమాండ్‌చేశారు.ఈ పథకాలు సంబంధించి వేతనాలు నిధుల లో కేంద్ర ప్రభుత్వం బాధ్యతను ఉపసంహరించుకుని రాష్ట్ర ప్రభుత్వంపై భారాన్ని మోపాలనుకోవడం వంటి చర్యలు ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నాన్ని ప్రయత్నిస్తోందని అలాంటి ప్రయత్నాలు మానుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఖాదర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి



వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్

**నందలూరు మేజర్‌న్యూస్:** ఆదివారం( 21-12-2025) పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా బుదవారం ఉదయం నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యధికారి డాక్టర్ డి. కార్తిక్ విశ్వనాద్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిరి. మధ్యాహ్నం బూత్ లెవెల్ సభ్యులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ మండలం లో 5 సంవత్సరాలు లోపు పిల్లలు 4300 ఉన్నారు. వారందరికీ పోలియో చుక్కలు వేయించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మండలం లో 48 పోలియో కేంద్రాలను మరియు రైల్వే స్టేషన్, బస్టాండులో కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. కావున మన బాధ్యతగా ప్రతి ఒక్క ఉద్యగి భాగస్వామి అయి ప్రజలకు అవగాహన కల్పించి ఈ పల్స్ పోలియో కార్యక్రమం లో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి నందలూరుమండలాన్ని పోలియో రహిత మండలంగా చేయాలని కోరిరి. ఈ సమావేశానికి మండల రెవిన్యూ అధికారి శ్రీమతి అమరేశ్వరి, మండల అభివృద్ధి అధికారి కె.ర్. ఎం. ప్రసాద్, మండల విద్యాశాఖాధికారిఅనంతకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైసర్ శ్రీమతి సునీతమ్మ, సిహెచ్ఓ వెంకటనారాయణ,పిహెచ్ఎన్ శైలజ, సూపర్వైసర్ సునీల్, హెల్త్ అసిస్టెంట్మధుసూదన్ రెడ్డి మరియు ఎంఎల్‌హెచ్‌పి ఆరిఫ్ హాజరైయిరి. శిక్షణా కార్యక్రమం లో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనిరి.

## యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

- డిస్ట్రిక్ట్ కౌన్సిలరుగా టి.అబ్దుల్ నాదిర్షా వలి ఎంపిక



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ నిమ్మనపల్లి మండల కమిటీ ఎన్నిక బుధవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు.జిల్లా గౌరవ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో జిల్లా కౌన్సిలరుగా టి.అబ్దుల్ నాదిర్షా వలి, గౌరవ అధ్యక్షుడిగా ఎం.రవీంద్ర, అధ్యక్షుడుగా ఎం.గోబ్రియా నాయక్,ప్రధాన కార్యదర్శిగా పి.ప్రసాద్ బాబు,సహ అధ్యక్షులుగా ఎన్. రాజశేఖర్ పి.జయశ్రీ,కోశాధికారిగా బి.సురేంద్ర నాయక్,మహిళా కన్వీనరుగా పి.జరీనా,గౌరవ సలహాదారుగా బి.వెంకట రమణ,మండల సిపిఎస్ కో-ఆర్డినేటరుగా టి.మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ టి.అబ్దుల్ నాదిర్షా వలి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తోందని కొనియాడారు.ఉపాధ్యాయ సంఘాలలో యుటిఎఫ్ ఒక బలమైన సంఘంగా ఎదుగుతోందన్నారు.నిమ్మనపల్లి మండలం నూతన కమిటీ ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.తనతో నిమ్మనపల్లి మండలం యుటిఫ్ నూతన కమిటీకి ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.అలాగే ఈనెల 21న పీలేరులో జరిగే అన్నమయ్య జిల్లా కౌన్సిల్ సమావేశాలకు నిమ్మనపల్లి మండల సభ్యులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సహాధ్యక్షురాలు హేమలత,కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## సర్వేతో ప్రతి ఇంట పూర్తి వివరాలు సేకరించండి: ఏవో థామస్ రాజా



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సమగ్ర కుటుంబ సర్వేలో పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఏవో థామస్ రాజా సూచించారు. బుధవారం ఆయన మండలంలోని కార్యదర్శులు, సచి వాలయ సిబ్బంది తో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని 22 అంశాలకు చెందిన ప్రశ్నావళిని పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించాలని మీరు చేసే ఈ సర్వే ద్వారా కుటుంబంలోని ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ అభివృద్ధి పథకాలు, పూర్తి సమాచారాన్ని సేకరించినట్లు అవుతుందని ఈ సర్వే త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు మారుతీ కుమార్, వెంకటేశ్వర ప్రసాద్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

వైద్యాధికారులు శ్వేత,భానుప్రకాష్ రెడ్డి

**గాలివీడు,మేజర్‌న్యూస్** : డిసెంబర్ 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్వేత,భానుప్రకాష్ తెలిపారు. బుధవారం పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి బస్టాండ్ వరకు ర్యాలీగా నిర్వహించిన అనంతరం మనవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలకు బూత్ స్థాయిలో పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ఆరోజు ఏవైనా కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లలకు ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో బృందాలు చుక్కలు వేసి, వేసిందీ లేనిదీ పరిశీలిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# అధిక లోడు లారీలతో ప్రజల ఆందోళన

ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**చిట్వేలి, మేజర్‌న్యూస్** : అధిక లోడు లారీలో కలప వేసుకొని పట్టణంలో వస్తుంటే కరెంటు తీగలపై ప్రభావం చూపి ఎక్కడ ప్రజలకు ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో చిట్వేలిలో ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. కలప తీసుకు వెళుతుంటే మేము ఆపడం లేదు అది వారి ఇష్టం సంబంధిత అధికారుల దృష్టి పెట్టాల్సిన విషయం కానీ కరెంటు స్తంభాలకు ఉన్న తీగలు లాగి కిందపడి కరెంటు సప్లై ఉన్న సమయంలో ఇప్పటికీ రెండు ప్రమాదాలను చిట్వేలి పట్టణంలో ప్రజలు తప్పించుకున్న విషయం అందరికీ తెలిసిందేనని సామాజిక కార్యకర్త చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్, చిట్వేలి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు పత్రికల్లో వచ్చిన ఏమీ పట్టనట్లు సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చూపుతున్నారు. అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికీ పోలీసులు, అటవీ శాఖ, అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లామని వారు తెలియచేశారు. పొద్దుపోతే మంచు పొగతో తెల్లారే అంతవరకు మంచు పొగ తొలగకు ఉన్నప్పుడు ఇలాంటి అధిక లోడు వేసుకొని కలప లారీ వస్తే ప్రమాదం జరిగితే ఎలా ఉంటుంది. అన్న విషయంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని వారు కోరారు. మరోమారు ఇలాగే జరిగితే ప్రజలు రోడ్డుపైకి వచ్చి బయటాయించి లారీకి అడ్డంగా నిలవాల్సి వస్తుందని కూడా ప్రజలు హెచ్చరించారు.

# జిల్లా సాధన కొరకు భగభగ మండుతున్న రాజంపేట



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం 8వ రోజు రిలే నిరాహార దీక్ష చేస్తున్న రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త శ్రీనివాస్ రాజు జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లవారి పల్లి గ్రామస్తులు, మేక వారి పల్లి, శవణ వారి పల్లి గ్రామస్తులు నాయకులు రిలే నిరాహార దీక్ష లో పాల్గొనగా. దానికి సంఘీభావంగా విద్యార్థిని, విద్యార్థులు 1100 మంది సాయి విద్యాలయ, రెయిన్బో స్కూల్ విద్యార్థులు నూనె వారి పల్లి దగ్గర నుంచి వుయ్ వాంట్ జస్టిస్ సర్కిల్లో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలి అంటూ పాత బస్టాండ్ ఆవరణలో కూర్చొని మానవారంగా నిరసన తెలియజేయడం జరిగింది. జేఏసీ నాయకులు పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, డి.ఎస్ .రావు, రాజశేఖర్ నాయక్, చల్లా సుధాకర్, ప్రజలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డిని కలిసిన జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు

**సుండుపల్లి మేజర్ న్యూస్** : పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని, అన్నమయ్య జిల్లా నూతన అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,సుండుపల్లి టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడులు బుధవారం పీలేరు ఎమ్మెల్యేనివాసంలోమర్యాదపూర్వకంగాకలిసి ఘనంగా సన్మానించారు.టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన సుగవాసి ప్రసాద్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# తెదేపా జిల్లా అధ్యక్షులు సుగవాసికి సుండుపల్లి నాయకుల సన్మానం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కు సుండుపల్లి మండల తెదేపా అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు,అయన సోదరుడు తెదేపా రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు ల ఆధ్వర్యంలో ఘన సన్మానం లభించింది. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వందల మంది చప్పిడి సోదరుల ఆధ్వర్యంలో సుండుపల్లి నుంచి రాయచోటికి భారీ కాన్వాయ్ తో సుగవాసి కార్యాలయానికి తరలి వెళ్లారు. తెదేపా జిల్లా అధ్యక్షులు ప్రసాద్ బాబును తెదేపా నేతలు చప్పిడి సోదరులు భారీ గజ పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుండుపల్లి మండల పరిధిలోని సీనియర్ నాయకులు, గ్రామాల నాయకులు కార్యకర్తలు బృందాలుగా పూల మాలలు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని పలువురు సీనియర్ నాయకులను సుగవాసి ప్రసాద్ బాబు శాలువాలతో సన్మానించారు

# జనసంచారాలలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

స్పెషలాఫీసర్ అమర్నాథ్ రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో బుధవారం స్పెషలాఫీసర్ అమరనాథరెడ్డి విద్యార్థులతో విద్యా విధానం, మధ్యాహ్నం భోజనం పై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలపరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని సూచించారు. అనంతరం తంబళ్లపల్లె డంపింగ్ యార్డ్ పై స్పందిస్తూ మండల కేంద్రం నుంచి సేకరించినతడి,పొడిచెత్త వేరుచేసి ఎరువు తయారీకి కార్యదర్శి శ్రీనివాసరావు కుతగుసలహాలు,సూచనలుచేశారు. అదేవిధంగా తంబళ్లపల్లెలోని మురికినీటి కాలువల పై మూతలు వేయడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. ఆయన వెంట ఎంఈఓ త్యాగరాజు, ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, కార్యదర్శి శ్రీనివాసరావు, పద్మావతి, భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపిలో సుగవాసి ప్రసాద్ బాబు సమర్ధవంతమైన యువనేత

జిల్లా అధ్యక్షుడి పదవికి ఆయన సరైన వ్యక్తి – శుభాకాంక్షలు తెలిపిన మాకినేని చంద్రశేఖర్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో సుగవాసి ప్రసాద్ బాబు చురుకైన యువనేత అని టిడిపి సీనియర్ నాయకులు మాకినేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబును నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో బుధవారం ఆయన మదనపల్లి పర్యటనకు విచ్చేశారు.స్థానిక బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో సుగవాసి ప్రసాద్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించాయి.ఇందులో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు మాకినేని చంద్రశేఖర్ సుగవాసి ప్రసాద్ బాబును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం ప్రజలతో సుగవాసి కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉందన్నారు.మాజీ మంత్రి,మాజీ ఎంపీగా స్వర్గీయ సుగవాసి పాలకొండరాయుడు ప్రజలకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు.ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సుగవాసి ప్రసాద్ బాబు అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన నాయకుడిగా ఎదిగాడన్నారు. ఆయన సారథ్యంలో రాజంపేట పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం మరింత శక్తివంతంగా తయారవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# మదనపల్లెకి విచ్చేసిన జిల్లా టిడిపి నూతన అధ్యక్షుడు

– సుగవాసి ప్రసాద్ బాబుకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నిమితులైన సుగవాసి ప్రసాద్ బాబు బుధవారం మదనపల్లి పట్టణానికి విచ్చేశారు.ముందుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆయనకు పూలమాల,శాలువాతో ఘనస్వాగతం పలికారు.మొట్టమొదటిగా మదనపల్లి నియోజకవర్గానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబుకు తెలుగు తమ్ముళ్లు ఘనస్వాగతం,శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా గజమాలతో ప్రసాద్ బాబును సత్కరించారు.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తనకు జిల్లా అధ్యక్ష పదవి రావడానికి కృషి చేసిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహన్ బాషా,పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.పార్టీ ప్రతిష్టకు పనిచేస్తామని మదనపల్లె ఎమ్మెల్యే,పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సూచనలతో తెలుగుదేశం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్, ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా), రాటకొండ శ్రీనివాసులు నాయుడు,ముసలికుంట నాగయ్య,నవీన్ చౌదరి,ఎస్.ఎం రఫీ,రాటకొండ మధుబాబు, బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకట రమణారెడ్డి,సూదిళ్ల సుధాకర్,బీదం గురునాథ్‌యాదవ్,మాకినేని చంద్రశేఖర్ డి.రమేష్ రెడ్డి,చెంద్రా యుడు,మండిపల్లి మధు సూదన్ రెడ్డి, గౌస్ అజామ్,కొరముట్ల నాగరాజు ,రెడ్డి రాయల్, చల్లాచలపతి,జి.వి.నాయుడు, మంజునాథ్, బైగారి రాజనాయుడు,చంద్రశేఖర్‌నాయుడు,మల్లికార్జున, గండికోట గణేష్ బాబు,జాఫరున్నీషా, మల్లూరు సునీత,బైగారి భారతి నాయుడు, విజయమ్మ,పులి మహాలక్ష్మీ,రాధమ్మ,నాగమణి పాల్గొన్నారు






# సూర్యఘర్‌తో ప్రతి ఇంట సోలార్ వెలుగులు

ఏడిఈ కే.గోవిందరెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యుత్ శాఖ ఏడిఈ కే.గోవిందరెడ్డి సోలార్ విద్యుత్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఖరీదైన విద్యుత్ లేకుండా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో భవిష్యత్తులో ప్రతి ఇంట సోలార్ విద్యుత్ వెలుగులు నింపడానికి విద్యార్థులు నడుం బిగించాలని నేడు బొగ్గు ధర పెరిగి విద్యుత్తు ఉత్పత్తి కష్టతరంగా ఉందని రాబోయే రోజుల్లో సోలార్ విద్యుత్తుతో నాణ్యమైన విద్యుత్తుతో పాటు అదనపు విద్యుత్తుతో ఆదాయం పొందవచ్చు అన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి ఇంట సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేలా సూచించాలన్నారు.సోలార్ విద్యుత్తు వాడకానికి తమ వంతు సహకారం అందిస్తామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు.అనంతరం విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై ఈజీ రైటింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులు దేవకి, మిథున్, మారుతి నాయక్ లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి కృష్ణారెడ్డి, ఏఈలు శేష కుమార్, సురేంద్ర,ఎల్ ఐ భాస్కర్, లైన్మెన్ కృష్ణ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# డబ్బులు,బంగారం తీసుకొని చంపుతామంటూ బెదిరిస్తున్నారు

– డమరేశ్వర్ స్వర్ణలత ఇంటి ముందు హిజ్రా ధర్నా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తనను నమ్మించి,తన వద్ద లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు,లక్షల్లో డబ్బులు తీసుకొని ఇవ్వకుండా వేధింపులకు పాల్పడుతున్నారంటూ హిజ్రా ఇంజరపు స్వాతి ఆరోపించారు.ఈ మేరకు బుధవారం సాయంత్రం గౌతమినగర్ లోని డమరేశ్వర్ స్వర్ణలత ఇంటిముందు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను డమరేశ్వర్ స్వర్ణలత ఇంటి సమీపంలో ఉండేదాన్నని,నన్ను నమ్మించి చీటీల వ్యాపారం పేరుతో తన వద్ద ఉన్న బంగారం నగలు,డబ్బులు తీసుకొని తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు.తన వద్ద తీసుకున్నట్లు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ అధికారులు తమకు న్యాయం చేయలేదని,అందరినీ వారు మేనేజ్ చేసుకుంటూ తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు .మా అక్క15 నెలలుగా కువైట్ లో సంపాదించిన మొత్తాన్ని వారికే ఇచ్చేశానని పేర్కొంది. గత ఐదు నెలలుగా తనను ఫాలో చేస్తూ,ఎక్కడికి వెళ్లినా అనుసరిస్తూ,తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు .దీంతో తాను ఇంటిలోనే ఉండి పోవాల్సి వచ్చిందని,వాళ్ళవల్ల హౌస్ అరెస్ట్ అయ్యానని,తీవ్ర మనోవేదనకు గురవుతున్నానని చెప్పుకొచ్చింది. ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌నికలిసేందుకు ప్రయత్నిస్తున్నా నని అయితేఇంటినుంచివెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు.ఏది ఏమైనప్పటికీ తాను ముఖ్యమంత్రిని కలుస్తానని,ఈ క్రమంలో తనకు ప్రాణహాని జరిగితే,అందుకుడమరేశ్వర్,స్వర్ణలతదంపతులే బాధ్యులని తెలిపారు.ఈ ప్రాంత ప్రజలు తమ బిడ్డలనుఆదుకోవాలనిఆమెవిజ్ఞప్తిచేశారు. అధికా రులు స్పందించి ఇప్పటికైనా హిజ్రాఆవేదననుగుర్తించి ఆమెకున్యాయంచేయాలనిపలువురు కోరుతున్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకై ఉద్యమిద్దాం

– బేవరేజేస్ కార్పొరేషన్ డిపోకు ప్రభుత్వ స్థలం కేటాయించాలి – సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** దేశంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిద్దామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు కోరారు.బుధవారం బేవరేజేస్ కార్పొరేషన్ డిపోలో పనిచేస్తున్న సమాలీల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ బేవరేజేస్ కార్పొరేషన్ డిపో అనేక సంవత్సరాలుగా ప్రైవేటు భవనంలో ఉందని,ప్రభుత్వం స్పందించి డిపోకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు.ఎన్నో సంవత్సరాలు బేవరేజేస్ డిపోలో హమాలీ పనిచేస్తున్న కార్మికు లకు మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు కేటాయించి, ప్రభుత్వమే ఇళ్ళను నిర్మించాలని డిమాండ్ చేశారు.హమాలీలకు పనిచేసే ప్రదేశం లో కార్మిక చట్టాల ప్రకారం సేఫ్టీ నిబంధనలు అమలు చేయాలని,ప్రమాదాల్లో గాయపడిన వారికి పూర్తి నష్టపరిహారం,వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలిని కోరారు.నేడు మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను నీరుగార్చే చట్టాలను తీసుకొస్తున్నారని విమర్శించారు.మోడీ విధానాల వల్ల దేశంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయింద న్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని ఆలోచనలో ఉన్నారని తెలిపారు.ఐక్య ఉద్యమాలతో పోరాడి మోడీ ఎత్తులను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,సీపీఐ మదనపల్లి పట్టణ కార్యదర్శి మాధవ్,హమాలీలు పాల్గొన్నారు.

# జై జై ప్రజా గర్జనకు తరలిరండి : చేయి చేయి కలిపి సాధిద్దాం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :**
రైల్వే కోడూరు నియోజకవర్గం చివరి నుండి సిద్ధవటం చివరివరకు ఉన్న రాజంపేట,కోడూరు నియోజక వర్గాల ప్రజలకు వినయ పూర్వక విజ్ఞప్తి చేస్తూ 19వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయమని కోరుతూ పాత బస్టాండ్ వద్ద జరిగే మహా ప్రజా గర్జన,తదుపరి ర్యాలీకి ప్రతి ఒక్కరు తరలి రండిని అన్ని పార్టీల నాయకులు అన్ని రకాల కుల సంఘాలు అన్ని రకాల వర్తక వాణిజ్య వర్గాలతో కూడిన అసోసియేషన్లు రిటైర్డ్ ఉద్యోగస్తులు ప్రస్తుత ఉద్యోగస్తులు ప్రత్యేకంగా టీచర్లు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, యువకులు విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం. జేఏసీ ఆధ్వర్యం లో నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల ప్రధాన నాయకులు పాల్గొంటున్నారు. మనమందరం ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మా కోరిక ను మన్నించి రాజంపేట ను జిల్లా కేంద్రం చేయమని విజ్ఞప్తి చేద్దాం.రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి ప్రజాగర్జనకు ప్రజలందరూ స్వచ్ఛందంగా కోడూరు నియోజకవర్గంలోని చిట్టచివరి శెట్టిగుంట నుంచీ సిద్ధవటం మండలం చిట్ట చివరి గ్రామం వరకు ప్రజాగర్జనకు నేను సైతం అంటూ ప్రజలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ రండి కదలి రండి గత ప్రతిపక్ష నేతగా రాజంపేట జిల్లా కేంద్రం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.జిల్లాల పునర్విభజన మొదలైన రాజంపేట వుసే లేదు కావున ప్రజలందరూ స్వచ్ఛందంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి వినిపించే విధంగా ప్రజాగర్జన నిర్వహించబోతున్నాం. మీరు భాగస్వామ్యం కండి రాజంపేట కోడూరు నియోజకవర్గ రెండు నియోజకవర్గాల మండల ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా భాగస్వామ్యం భావితరాల భవిష్యత్తు కోసం నేను సైతం అంటూ నడుం బిగించి అడుగులో అడుగేసి కదం తొక్కాల్సినటు వంటి అవసరం ఉంది . ప్రజాగర్జనకు నువ్వు సిద్ధమా సిద్ధం సిద్ధం అంటూ అడుగులో అడుగు వేయండి 19వ తేదీ శుక్రవారం 10 గంటలకు రాజంపేట జిల్లా కేంద్రం ఎక్కడి నుంచి అయితే ప్రకటించాడు అదే ప్రాంతంలో జిల్లా కేంద్రం ఇచ్చేంతవరకు మన ఉద్యమం ఉధృతం చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటమిస్తూ రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు తరలి రావాలని చెప్పి జెఏసి పిలుపునిస్తున్నారు.

# స్కూలు పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడి

సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**గాలివీడు, మేజర్ న్యూస్ :** గాలివీడు మండలం గ్రామ పరిధిలోని పెద్దూరు ఉర్దూ హై స్కూల్ సమీపంలో పేరకపోయిన చెత్తకుప్పలను తొలగించని పంచాయతీ అధికారుల పై చర్యలు తీసుకోవాలని, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, అన్నారు బుధవారం ఉర్దూ స్కూల్ సమీపంలోని పేరకపోయిన చెత్తకుప్పలను పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే పాఠశాల పరిసరాల్లో చెత్త కుప్పలు ఉండటం వల్ల దుర్వాసన, ఈగలు, దోమలు వ్యాపించి విద్యార్థుల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోంది. చిన్నారులు రోజూ స్కూలుకు వెళ్లే మార్గంలో చెత్త మధ్యగా నడవాల్సిన దుస్థితి ఏర్పడటం పాలకుల వైఫల్యానికి నిదర్శనం. పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం పంచాయతీ అధికారుల ప్రాథమిక బాధ్యతకాగా,అదినిర్వర్తించడంలోపూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికే ప్రజలు తీవ్ర విష జ్వరాలతో అంటువ్యాధులతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సంబంధిత పంచాయతీ అధికా రులు వెంటనే స్పందించి స్కూలు పరిసరాల్లోని చెత్త కుప్పలను తొలగించి, శాశ్వత పరిశుభ్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ గాలివీడు నాయకులు షజి ల్ అహ్మద్,నచ్చుభాస్కర్,సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన




**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని కోసువారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో గుండె ఆగిన సమయంలో చేపట్టాల్సిన సిపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల రిచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో ప్రముఖ నిపుణులు రత్నశేఖర్ విద్యార్థులకు ఎవరికైనా గుండె ఆగిన సమయంలో సిపిఆర్ తో ప్రథమ చికిత్స చేసి ప్రాణాలను దక్కించడంపై విద్యార్థులకు ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. గ్రామీణ,పట్టణప్రాంతాల్లోసిపిఆర్‌పైఅవగాహనలేక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటిసమయంలో సిపిఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు అని సూచిం చారు. కార్యక్రమంలోహెడ్మాస్టర్‌నందకుమార్,అధ్యాపకులు మోహన్ రెడ్డి, మాధవరెడ్డి,రవిహెల్పింగ్‌మైండ్స్‌సభ్యులుఅమర,సుకుమార్, గౌస్, సయ్యద్ బాషా, శాంతరాజు,నవీన్,వాహీద్,పవన్,గని,అబ్దుల్లా,నవీన్,చరణ్ పాల్గొన్నారు.

# పోలాల వద్ద వన్య ప్రాణులకు విద్యుత్ సరఫరా ఇస్తే చర్యలు

డిఇ గంగాధరం

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో విద్యుత్ శాఖ డీఈ గంగాధరం11 కెవి వడ్డిపల్లి ఫీడర్ పరిధిలో సుమారు 50 మంది విద్యుత్ సిబ్బంది చేపట్టిన ట్రీ కటింగ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల (అడవి పందులు) కోసం విద్యుత్ సరఫరా చేస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ అంతరాయానికి చేపట్టిన ట్రీకటింగ్ మండలంలో విస్తరింపజేయాలని సూచించారు. ప్రభుత్వం వినియోగదారుల సౌకర్యార్థం అడిషనల్ లోడ్ కిలోవాటుకు రూ 2వేలు స్థానే రూ1250కు తగ్గించారని ఈనెల 30వ తేదీ లోపు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ట్రీ కటింగ్ చేపట్టిన విద్యుత్ సిబ్బందిని ప్రశంసిస్తూ బిల్లుల వసూళ్లలో చొరవ చూపాలని, రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు సకాలంలో విద్యుత్ సమస్యలపై స్పందించాలని హెచ్చరించారు. ఆయన వెంట ఏడీలు గోవిందరెడ్డి, సురేంద్రనాయక్, ఏ ఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్‌శేషుబాబు,లైన్‌ఇన్స్పెక్టర్‌భాస్కర్, సిబ్బంది నాగేంద్ర,అమీన్, శ్రీకాంత్, రాజశేఖర్,ఇంతియాజ్,రాజశేఖర్,సురేష్,మధు,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - కోళ్లబైలు టిడిపి ఇంచార్జి రాటకొండ శ్రీనివాసులు నాయుడు




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నంద్యాలలో స్క్రబ్ టైఫస్ కేసులు అతి వేగంగా విస్తరిస్తున్నాయని,మదనపల్లి నియోజకవర్గం కోళ్లబైలు పంచాయతీ,చెరువుముందరపల్లిలో బుధవారం ఒక కేసు నమోదైందని పంచాయతీ అధికారులు,వైద్యాధికారులు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కోళ్లబైలు 1,2 ఇంచార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇది అంటు వ్యాధి కాదని,జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి రాకుండా నివారించవచ్చునన్నారు.పంచాయతీ సెక్రటరీ పవన్ కుమార్,టిడిపి నాయకులు మోహన్ రెడ్డి మరియు సిబ్బంది కలిసి గ్రామంలో పర్యటించారు.ఆ కేసు వచ్చిన సమీపంలో ఉన్న ప్రజలకు తగుజాగ్రత్తలు తెలియజేసి వాళ్లకి కావలసిన మందులను అందజేసి దయచేసి అందరూ జాగ్రత్తలు పాటించాలన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు.ఆయన సూచనలతో పంచాయతీలో మెరుగైన పారిశుద్ధ్యానికి కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే తప్పక నిర్వహించాలి

**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి ఉద్యోగి ఇంటింటికీ వెళ్లి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే తప్పకుండా నిర్వహించాలని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై రెండు రోజులు శిక్షణా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ ప్రతి ఇంటికి వెళ్లి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే యాప్ లో ఇంటి యజమాని ఇంట్లో ఎంతమంది ఉన్నారు అన్న విషయాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఇంటి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఈ యాప్ లో వివరాలు సక్రమంగా పొందుపరిస్తే ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ అండ్ ఎడ్యుకేషనల్ సహాయకులు తేజస్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవోలు ఉషారాణి నాగేంద్ర వరప్రసాద్ బాబు పంచాయతీ సెక్రెటరీ నరసింహుడు నాగమణి రజనీష్ రెడ్డి వెంకటయ్య సిరిబాబు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




## తడి పొడి చెత్తలను వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలి

**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** గ్రామంలోని తడి పొడి చెత్తలను వేరు చేసి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని డిపిఓ రాధమ్మ అన్నారు. బుధవారం కోనంపేట గ్రామంలో అంబాసిడర్ పనితీరుపై ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద పెద్ద గ్రామాలలోని చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తడి పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల గ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. అంతేకాకుండా ఇంటి పన్ను వసూలు చేయాలన్నారు గ్రామంలోని పనులు సక్రమంగా జరిగినప్పుడు గ్రామాభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామంలో ఎక్కడే గాని చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సిరిబాబు గ్రామపంచా సర్పంచ్ లక్ష్మీనారాయణ అంబాసిడర్లు పాల్గొన్నారు.